ప్రజాశక్తి

మంగళవారం 2 డిసెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మహిళా మార్ట్ అక్రమాలపై
విచారణ చేపట్టాలి..

- సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు నగరంలో మహిళా మార్ట్ పేరుతో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి, సభ్యుల నుంచి వసూలు చేసిన మొత్తం డబ్బును వెంటనే వారికి చెల్లించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవనంలో జి.రమేష్ అధ్యక్షతన సిపిఎం నగర కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె. మాబు, నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడారు. మార్ట్ విషయంలో అవినీతికి ప్రభుత్వం, జిల్లా అధికారుల నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. 2022లో వైసిపి ప్రభుత్వం మహిళా మార్ట్ పేరుతో పొదుపు సంఘాల సభ్యుల వద్ద నుంచి సుమారు రూ.55 లక్షలు వసూలు చేసినట్లు తెలిపారు. ఏసీలు, ఫ్యాన్లు కోసమని ఆర్‌పిల వద్ద ఒక్కొక్కరి నుంచి రూ. 3 వేల వంతున మొత్తం రూ.6 లక్షలు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం రూ.68 లక్షలు సేకరించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఖాతాల్లో కేవలం రూ.27 లక్షలు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారు. మార్ట్ ప్రారంభించిన తర్వాత వచ్చిన రూ.28 లక్షల ఆదాయం సభ్యులకు చెల్లించకుండా అధికారులు గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించినట్లు ఆర్పీలు ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సభ్యుల నిరసనలు, ప్రతినిధి బందాల ఒత్తిడి, పత్రికలలో పలు వార్తల వచ్చినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం ఏమిటని విమర్శించారు. అధికారులు 'మహిళా వికాసం' యాప్ పేరుతో లోన్లు మంజూరు చేయకుండా బ్యాంకర్లపై ఒత్తిడి తెచ్చి, సభ్యులు తమ అవసరాలకు లోన్లు పొందకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని ▶ 2లో

గండం తప్పినట్టే.!

- బలహీనపడిన 'దిత్వా' తుపాన్
- చిరు జల్లుల నుంచి మోస్తరు వర్షాలు..
- ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం

నురగలు కక్కుతున్న పాకల సముద్రం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

హమ్మయ్య గండం తప్పింది.! దిత్వా తుపాన్ క్రమంగా బలహీనపడుతోంది. రాబోయే 12 గంటల లోపు వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రాబోయే మూడు రోజులలో దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ అదికారులు తెలియజేశారు. తుపాన్ ముప్పు తొలగటంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుపాన్ గండం ప్రకాశం జిల్లాకు తప్పింది. ఈ తుపాన్ క్రమంగా బలహీనపడటంతో జిల్లా అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. దిత్వా తుపాన్ చెన్నైకి 50 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 130 కిలోమీటర్లు, నెల్లూరుకి 200 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. రాబోయే మూడు రోజులలో నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలియజేశారు. తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రకాశం జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లాలోని 14 కోస్తా తీర మండలాలలోని 167 గ్రామాలపై తుపాన్ ప్రభావం ఉంటుందని అంచనా వేశారు. నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీలలో భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్ పి.రాజాబాబు కోస్తా తీర మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించారు. మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని ఆదేశాలు జారీ చేశారు. కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెం, సింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరాలలో పడవులను ఒడ్డుకు చేర్చాలని ఆదేశాలు జారీ చేశారు. ఒంగోలు కలెక్టర్ సమావేశ మందిరంలో దిత్వా తుపాన్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాలలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి తుపాన్ పరిస్థితులపై గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో 30 మంది సభ్యులతో కూడిన ఎన్‌డిఆర్ఎఫ్ బృందం ▶ 2లో

సుబ్బరామరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి మాగుంట

మాగుంట సుబ్బరామరెడ్డి సేవలు నిరుపమానం

▶ 8లో

పాదయాత్రను ప్రారంభించి.. మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

త్రిపుల్ ఐటీ సాధన కోసం..
సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభం

▶ 8లో

అవగాహనతో ఎయిడ్స్ నిర్మూలన

- ప్రభుత్వ చర్యలతో గణనీయంగా తగ్గిన కేసులు
- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి

జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎయిడ్స్ పట్ల అవగాహనతోనే ఈ వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించగలమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా ఎయిడ్స్ నివారణ విభాగ ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించిన అవగాహన ర్యాలీలో మంత్రితో పాటు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ పి.రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సుమారు 700 మందితో ప్రకాశం భవనం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని అతిథులు జెండా ఊపి, గాలిలోకి బెలూన్లు వదిలి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డిబివి మాట్లాడుతూ నివారణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో గణనీయంగా కేసులు తగ్గాయన్నారు. సమాజం నుంచి ఈ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యాధి సంక్రమణ, వ్యాప్తిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంత్రి సూచించారు. ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఆర్ఒ బి.చిన ఓబులేసు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, జిల్లా క్షయ నివారణ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ జి.బాలాజీ, ఒంగోలు ఎంపీ తనయుడు, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం మండలం, కొత్త అన్నసముద్రం ఎస్సీ కాలనీలో విద్యుత్ షాక్‌తో ఇద్దరు వ్యక్తులు మృతిచెందడంతో విలపిస్తున్న బంధువులు

క్రిస్మస్ ఏర్పాట్లలో అపశృతి

- విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతి

▶ మెయిన్‌లో

బసవాపురంలో ఇద్దరికి డెంగీ

భయాందోళనలో గ్రామస్తులు

ప్రజాశక్తి-కొనకనమిట్ల : మండలంలోని బసవాపురంలో ఇద్దరికి డెంగీ జ్వరాలు సోకడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. వారం రోజుల నుంచి జ్వరాలు ప్రబలి పలువురు అస్వస్థతకు గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. గురక వెంకట సాయితేజ, జమ్మలమాడి సంతోష్‌లకు డెంగీ జ్వరాలు తగ్గకపోవడంతో ఒంగోలు ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. తుప్పటి లోకేష్, ఎంఎ అనిల్ జ్వరాలతో బాధపడుతున్నారు. వీరికి కూడా డెంగీ లక్షణాలు ఉన్నాయేమోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వైద్యశాఖ అధికారులు తక్షణమే స్పందించి జ్వరాల నియంత్రణకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గండం తప్పినట్టే.!

(మొదటిపేజీ తరువాయి)

ఒంగోలు చేరుకుని ముందస్తు చర్యలలో నిమగ్నమయ్యారు. దిత్వా తుఫాన్ గండం ప్రకాశం జిల్లాకు తప్పిందన్న సమాచారంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

నురగలు కక్కుతున్న సముద్రం

శింగరాయకొండ: బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుపాను ప్రభావం కారణంగా సముద్రంలో అలలు నురగలు కక్కుతున్నాయి. ఇప్పటికే గత రెండు రోజులుగా మత్స్యకారులు తుపాను ప్రభావం కారణంగా వేట నిలిపివేసి.. వలలు, బోట్లను సురక్షిత ప్రాంతాలకు తరలించుకున్నారు. మత్స్యశాఖ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు, ప్రత్యేక అధికారి, మెరైన్ పోలీసులు ఇప్పటికే పాకల ఊళ్లపాలెం సముద్రతీర ప్రాంతాన్ని సందర్శించి.. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు. నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో ప్రకాశం జిల్లాలో కూడా వర్షాలు పడుతున్న సందర్భంలో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా వేట ఆపేశారు. మత్స్య శాఖ జెడి సిహెచ్ శ్రీనివాసరావు, శింగరాయకొండ మత్స్యశాఖ అధికారి వర్షిని ఆధ్వర్యంలో మత్స్యకార గ్రామాల్లో సందర్శించారు. మండల ప్రత్యేక అధికారి, జిల్లాపరిషత్ వైస్ సీఈవో బాలమ్మ ఆధ్వర్యంలో అధికారులను అప్రమత్తం చేశారు.

మహిళా మార్ట్ అక్రమాలపై విచారణ చేపట్టాలి..

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. అధికారి రిక్వెస్ట్ ఇవ్వాలంటే రూ.3 వేలు లంచంగా వసూలు చేస్తున్నారని, కొత్త ఆర్డీలు లాగిన్ అవ్వాలంటే వేల రూపాయలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. జిల్లా పీడీ కార్యాలయం అవినీతి కేంద్రంగా మారిపోయిందన్నారు. గత ప్రభుత్వ కాలంలోనూ బోగస్ సంఘాలు సృష్టించి లక్షలాదిగా మోసాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. దర్యాప్తు పేరుతో నెలల తరబడి కాలం గడుపుతున్న అధికారుల తీరును దుయ్యబట్టారు. మహిళా మార్ట్ వ్యవహారంపై తక్షణమే ప్రత్యేక దర్యాప్తు చేపట్టి దోషులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేసరించిన మొత్తం డబ్బును సభ్యులకు వెంటనే రిఫండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, ఎన్.వీరాస్వామి, నగర నాయకులు ఎస్‌డి. హుస్సేన్, టి. మహేష్, బివి.రావు, జి.ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, SIRIMALLE KOMALI(Old Name) D/o. SIRIMELLA RAMULU
Resident of D.No.31-53-524, Indira Nagar,Ongole Town and Mandal, Prakasam District,Andhra Pradesh. I have changed my surname as **SIRIMELLA KOMALI(New Name) D/o.SIRIMELLA RAMULU** Hence after my surname known as **SIRIMELLA KOMALI(New Name) D/o.SIRIMELLA RAMULU** will be applicable for all purpose

---

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

EA No: 127/2023
EP No: 56/2022
OS No: 53/2017

యాదాల శ్రీనివాసరావు (డైడ్) మరియు ముగ్గురు ఇతరులు .... వాది/DHRs

మరియు

కొణిదన రామస్వామి(డైడ్) మరియు ముగ్గురు ఇతరులు .....ప్రతివాదులు /JDRs

To

R2) కొణిదన అంజమ్మ, భర్త లేటు కొణిదన రామస్వామి, తెల్లబాడు గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా

R3) కొణిదన జగదీష్, తండ్రి లేటు కొణిదన రామస్వామి, తెల్లబాడు గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

R4) కొణిదన భ్రమరాంబిక, తండ్రి లేటు కొణిదన రామస్వామి, తెల్లబాడు గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

అను మీరు పై కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్నను మీకు జారీ కానందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తేది: 05-12-2025న ఉదయం 10:30కి మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది 01-12-2025 ఇట్లు

ఉడతా రవికుమార్
DHR తరపు న్యాయవాది
ఒంగోలు
సెల్ నెంబర్: 9440236046

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P No : 49/2024
IN
O.S No : 592/2019

చీతిరాల సీతా రామాంజనేయులు ..డి.హెచ్.ఆర్

వర్సస్

కోటా నాగేశ్వరరావు .. జే.డీ.ఆర్

వేలం ప్రకటన

పై నెంబరు అమలు అర్జీలో షెడ్యూలు స్థిరాస్థిని శ్రీ కోర్టువారు 15-12-2025 వతేదీన ఉదయం 10:30 గంటల లగాయతు వేలం వేయుదురు. వేలంలో సవాలుదార్లు పాలుగొనవచ్చును.

షెడ్యూలు

ఫ్లాట్ నెం 102, పివిఆర్ రెసిడెన్సీ అపార్ట్మెంట్, గిద్దలూరు నగరపంచాయతీ 0068, 2వ వార్డు, 4వ బ్లాక్, శివరామయ్య వీధి, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం, గిద్దలూరు సబ్-రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రేషన్ మార్కాపూర్, ప్రకాశం జిల్లాలో ఉంది.

స్థిరాస్థి వివరము

సర్వే నెం 443, ఫ్లాట్ నెం 102, విస్తీర్ణం 1088 చదరపు గజాలు లేక 1170 చదరపు అడుగులు

హద్దులు
తూర్పు : కామన్ కారిడార్
పడమర :ఫ్లాట్ నెం 101, ఫ్లాట్ నెం102 మధ్యఖాళీ స్థలం
ఉత్తరం :ఫ్లాట్ నెం 102, ఫ్లాట్ నెం103 మధ్య ఖాళీ స్థలం
దక్షిణం : ఖాళీ స్థలం
పిటిషన్ లో కనబరచిన మార్కెట్ విలువ
డిహెచ్ఆర్ విలువ రూ 6,42,335-00
అమీనా విలువ రూ 12,00,000-00

// కోర్టు వారి అనుమతిన //

తేది: 21-11-2025 ఇట్లు
స్థలం : గిద్దలూరు

శ్రీ డి.సిద్దయ్య,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది,
గిద్దలూరు

మహారాజ శ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 6/2025

బిజ్జం రామ మోహన్ రెడ్డి ....వాది

ఎదిరి

మూరం తిరుపతిరెడ్డి ....ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

మూరం తిరుపతిరెడ్డి, రిటైర్డ్ ఆర్మీ తండ్రి సుబ్బారెడ్డి, ఇంటి నెం. 8-21-21, నరవ రోడ్డు, ముత్తుముల భాస్కర్ రెడ్డి కళ్యాణ మండపం, గిద్దలూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో దావా మొత్తం, దావా ఖర్చులు, వడ్డీ వగైరాలు రాగోరి వాది, ప్రతివాది, పైన దావాను దాఖలు చేసియున్నారు. సదరు విషయమై ప్రతివాదికి ఏమైనా ఆక్షేపనలు ఉండిన యెడల 09-12-2025వతేది ఉదయం 10:30 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై నీ ఆక్షేపనలు తెలుపుకొనవలెను. లేని యెడల నీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని నీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతిన //

గిద్దలూరు,
తేది: 01-11-2024 ఇట్లు

శ్రీ ఉదయగిరి మల్లిఖార్జునరావు,
వాది పరం అడ్వకేటు.

మహారాజ శ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 5/2025

బిజ్జం చెన్నారెడ్డి .....వాది

ఎదిరి

మూరం తిరుపతిరెడ్డి ..ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

మూరం తిరుపతిరెడ్డి, రిటైర్డ్ ఆర్మీ తండ్రి సుబ్బారెడ్డి, ఇంటి నెం. 8-21-21, నరవ రోడ్డు, ముత్తుముల భాస్కర్ రెడ్డి కళ్యాణ మండపం,గిద్దలూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో దావా మొత్తం, దావా ఖర్చులు, వడ్డీ వగైరాలు రాగోరి వాది, ప్రతివాది, పైన దావాను దాఖలు చేసి యున్నాడు. సదరు విషయమై ప్రతివాదికి ఏమైనా ఆక్షేపనలు ఉండిన యెడల 09-12-2025వతేది ఉదయం 10:30 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై నీ ఆక్షేపనలు తెలుపుకొనవలెను. లేని యెడల నీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని నీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతిన //

గిద్దలూరు,
తేది: 01-11-2024 ఇట్లు

శ్రీ ఉదయగిరి మల్లిఖార్జునరావు,
వాది పరం అడ్వకేటు.

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.364/2024

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బజార్ బ్రాంచ్, ఒంగోలు. REP. BY బ్రాంచ్ మేనేజర్ .... వాది

Vs.

తోకల మస్తాన్ రావు ... ప్రతివాది

To

తోకల మస్తాన్ రావు, తండ్రి లక్ష్మయ్య, వయసు 35 సం., ఉద్యోగం, నివాసం: D.No.6-31B,పోలేరమ్మ గుడి దగ్గర, వేములకొండ, ప్రకాశం జిల్లాఅను వారికి

వాది దావా పరిహారములు రాబట్టుకొనుట నిమిత్తం మీపై పై నంబరున దావా వేయగా నోటీసు నిమిత్తం తేది:05-12-2025 ఉదయం గం.10:30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొననియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

ఒంగోలు,
తేది:29.11.2025. ఇట్లు

ముదివర్తి రాఘవరావు,
పెళ్లూరి వసుంధర,
మోటుపల్లి రేణుకాదేవి
అడ్వకేట్స్
సీతారాంపురం, ఒంగోలు.
ఫోన్: 91 9490952792

దత్తవేజులు పోయినవి

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, రాచూరు గ్రామానికి చెందిన రావూరి హనుమంతరావు S/o భూషయ్య అను నాకు భట్టిప్రోలు, సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో డాక్యుమెంట్ నం.1052/ 1985, వాల్యూం నం.426, పేజీ నం.286 ఆఫ్ బుక్1 గా రిజిస్టర్ కాబడిన దస్తావేజు డిసెంబర్ 20 తేదీన రాచూరు నుండి భట్టిప్రోలు కు ఫోటోస్టాట్ నిమిత్తం సైకిల్ పైవస్తుండగా మార్గమధ్యంలో జారి పోయాయి.వెదికినా దొరకలేదు.కావున దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు పంపగలరు.

ఇట్లు
రావూరి హనుమంతరావు,
రాచూరు, భట్టిప్రోలు,బాపట్ల.
సెల్ నం.9705691079

CPC u/or21, Rule 54 (A) Notice

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P No : 69/2025
in
O.S No : 22/2025

Between:-
మానం హరిబాబు ....DHR

V/s

ముప్పవ్వ సుబ్రమణ్యం ....JDR

To

ముప్పవ్వ సుబ్రమణ్యం
S/o ఆంజనేయులు
Door No, 12-31, Parchoor
(Parchoor DMC)

పై నెంబరు అమలు దావాలో JDR అయిన మీకు u/or 21 Rale 54(A) నోటీసులు ఎన్నిసార్లు పంపినను జారీకానందున శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నంబరు అమలు దావా మీ హాజరు నిమిత్తం ది:10-12-2025 నకు వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదహరించిన మీరు పైకోర్టు నందు ది :10-12-2025 ఉదయం గం.10.30 ని.లకు హాజరు అయి మీవాదనను దాఖలు చేసు కొనని యెడల మీపరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలంగా తెలియపరచడమైనది

వాయిదా తేదీ:- 10-12-2025

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
DHR తరపు న్యాయవాది.
పర్చూరు
Cell No : 94406 38201

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No : 19/2025
in
DISPUTE NO. 87/2022

వాగీస చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్, గిద్దలూరు. రిప్రజెంటెడ్ బై వారి ప్రతినిధి మద్దికుంట రామాంజనేయులు ..డి.హెచ్.ఆర్

వర్సస్

మంచికంటి వాసవి మరియు వగైరాలు.. జె.డి.ఆర్స్

టు,

3వ జె.డి.ఆర్ చిరునామా

విట్టా వెంకట శ్రీనివాసరావు
తండ్రి వెంకట రమణయ్య,
వయస్సు 44 సం.లు,
హౌస్ నెం 9-1-బి, 9వ వార్డు,
నెహ్రూ నగర్, కందులాపురం గ్రామం,
కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అమలు అర్జీలోని డిహెచ్ఆర్, నీపై అమలు అర్జీ పరిహారం కోరుతూ అమలు అర్జీని పై కోర్టునందు దాఖలు చేసినందున, సదరు అమలు అర్జీలో నీవు పైకోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 15-12-2025 వతేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10-30నిమిషాలకు నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలంటే తెలుపుకునేది లేనిచో నీ పరోక్షమందు సదరు అమలు అర్జీని విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేది : 01-12-2025 ఇట్లు

శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
డి.హెచ్.ఆర్ పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9393442442

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, ఒంగోలు

OS No : 868/2024

మధ్యలో :
మైనంపాటి గోవిందరాజ .....వాది

మరియు

1. పోకూరి రాధిక
2. పోకూరి వెంకట ప్రసన్న కిరణ్ కుమార్..

......ప్రతివాదులు

To

1వ ప్రతివాది :
పోకూరి రాధిక, భర్త వెంకట ప్రసన్న కిరణ్ కుమార్, వయస్సు 30 సం.లు, వ్యాపారం, రైల్వే స్టేషన్ రోడ్డు, సింగరాయకొండ టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా.

2వ ప్రతివాది :
పోకూరి వెంకట ప్రసన్న కిరణ్ కుమార్, తండ్రి Not Known, వయస్సు 30 సం.లు, వ్యాపారం, రైల్వే స్టేషన్ రోడ్డు, సింగరాయకొండ టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు కోర్టుద్వారా ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీకు సమను నిమిత్తం శ్రీ కోర్టు వారి ఆదేశముల మేరకు ఈపేపరు ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది. పైతెలిపిన నెంబరు దావా తదుపరి వాయిదా తేది 17-12-2025న వున్నందున ఆ రోజు ఉదయం గం.10:30 నిమిషాములకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గానీ, లాయరు గారి ద్వారా గానీ, హాజరై మీఆక్షేపణలు తెలుపుకోవ లయును. లేని యెడల పైతెలిపిన దావా నెంబరు మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

వాయిదా తేది 17-12-2025,
ఉదయం: 10:30 ని.లకు.

ఇట్లు
డి.యస్.కె.చక్రవర్తి
టి.జోసఫ్,
డి.నవీన్ కుమార్ రెడ్డి,
వాది తరపు న్యాయవాదులు, ఆంజనేయస్వామి దేవస్థానం వెనుక, కోర్టు వీధి, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్: 9440744584.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 486/2017

పఠాన్ పెద్ద సైయద్ మియా మరియు ఒకరు .. వాదులు

వర్సస్

షేక్ తొట్టి మాబు మరియు నలుగురు..ప్రతివాదులు

టు,

ప్రతివాదుల చిరునామా

3వ ప్రతివాది) షేక్ తొట్టి రసూల్
తండ్రి షేక్ తొట్టి మాబు,
వయసు సుమారు 49 సంవత్సరాలు,
ముస్లిం ఎక్స్- ఆర్మీ,
నివాసం ముండ్లపాడు గ్రామం,
గిద్దలూరు మండలం.

4వ ప్రతివాది) షేక్ తొట్టి బాషా
తండ్రి షేక్ తొట్టి మాబు,
వయసు సుమారు 47 సంవత్సరాలు,
ముస్లిం ఎక్స్- ఆర్మీ,
నివాసం ముండ్లపాడు గ్రామం,
గిద్దలూరు మండలం.

పై నెంబరు దావాలో వాది దావా ఫైంటు పరిహారం రాగోరి మీ పైగిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 4వ తేదీ డిసెంబర్ నెల 2025 సం: లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేది : 01-12-2025 ఇట్లు

శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాది తరపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9346513649

మంత్రి లోకేష్‌కు విద్యా వ్యవస్థపై దృష్టి లేదు

మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థ మీద దష్టి పెట్టడం లేదని, కేవలం రెడ్ బుక్ మీద దష్టి పెట్టి కేసులు నమోదు చేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని మాజీ మంత్రి, వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. శింగరాయ కొండలోని తన కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో దగా చేశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాలేజీలకు ఫీజురీయింట్‌మెంట్ చెల్లించలేదన్నారు. దీంతో అనేక మంది విద్యార్థులు ఫీజులు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. కొంతమంది చదువు అయిపోయినప్పటికీ ఫీజులు కట్టలేక సర్టిఫికెట్ల కోసం ఆస్తులు కుదవ పెట్టి అప్పులు తెచ్చి ఫీజులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రి విద్యార్థుల తల్లిదండ్రులు కడుపు కొట్టడం తప్పవారి అభివద్ధికి కషి చేయలేదన్నారు. రాష్ట్రంలోని పలు కళాశాలలకు రూ.78 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాల్సి ఉందన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యాశాఖ పై దష్టి పెట్టడం లేదని, కేవలం రెడ్ బుక్ మీదే ఆధారపడి వైసిపి నాయకులు మీద కేసులు పెట్టి ఆనంద పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల విషయంలో మోసం చేస్తే వారితల్లిదండ్రులు తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైసిపి మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు, రాష్ట్ర నాయకులు పటాన్ రియాజ్, ఎస్‌కె.మహమ్మద్, యూత్ అధ్యక్షుడు కోమట్ల వెంకారెడ్డి, యనమల మాధవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

గ్యాస్ట్రోసోపి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

జీర్ణకోశ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి- ఒంగోలు

జీర్ణ కోశవ్యాధుల పట్ల ప్రజలందరూ అవగాహన కలిగిఉండాలని ఉండాలని విజయశ్రీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హాస్పిటల్‌లో జీర్ణకోశ వ్యాధులు, ఆహార నియమాలపై సోమవారం అవగాహన కల్పించారు. అనంతరం తెల్లరేషన్ కార్డు దారులకు 50 శాతం రాయితీపై వైద్యపరీక్షలు నిర్వహించారు. ఓపి విభాగంగా రూ.6,600, గ్యాస్ట్రోసోపిలో రూ.29,600, కొలనోస్కోపిలో రూ.2000, రక్తపరీక్షల్లో రూ.22,000 కలిపి మొత్తం రూ.59,200 రాయితీ అందించినట్లు డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. తమ వైద్యశాలలో ప్రతినెలా ఒకటో తేదీన 50 శాతం రాయితీపై వైద్య పరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. వికలాంగులకు ప్రతిరోజూ 50 శాతం రాయితీపై వైద్యపరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు.ప్రతి నెలా రెండో శనివారం హెపటైటీస్ బి,సి వ్యాధులకు ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెపటైటీస్ బి వ్యాక్సిన్ రాయితీపై వేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని ప్రజలు, వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణ ఏర్పాటుకు పూజలు

ప్రజాశక్తి -మద్దిపాడు

మద్దిపాడు మండలం మల్లవరం వేంకన్న క్షేత్రం వద్ద గిరి ప్రదక్షిణ రోడ్డు ఏర్పాటుకు సోమవారం పూజలు నిర్వహించారు. ఏకాహ భజన ఉభయ దాతలు మన్నం వారి ఆధ్వరంలో గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. గిరి ప్రదక్షిణ రోడ్డు ఏర్పాటుకు దాతలు, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్ మండవ జయంత్ బాబు, చలవాది బదరి నారాయణ, మండవ గోపీచంద్,గోవింద నామ బందం సభ్యులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లవరం శ్రీవారి వనం కమిటీ అధ్యక్షుడు మార్నేని కృష్ణారావు, కోశాదికారి మన్నం శ్రీనివాస్, సభ్యులు మార్నేని వెంకట సుబ్బారావు, చుండూరి చలపతిరావు, చందోలు సుబ్బారావు, నారిపెద్ది సతీష్ బాబు, కారుమూడి చిన్న వెంకటేశ్వర్లు, ముప్పవరపు ధనలక్ష్మి, చుంచు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శింగరాయ కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వంశీధర్, డాక్టర్ రవి, డాక్టర్ కలైసెల్వం ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నియం త్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణపై అవగాహన పెంచుకొని ఆరోగ్యకరమైన జీవనశైలితో వ్యాధిని ఎదుర్కోవాలని సూచించినారు. 2030 నాటికి ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందపీరయ్య, ప్రసాదు, కళ్యాణి, రాజమ్మ, సయ్యద్ మసూద్,అలీ, శ్రీనివాసులు, ఆరోగ సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ప్రపంచ ఎయిడ్స్ దిన్సోతం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వంతనా సేవా సంస్థ డైరెక్టర్ రావినూతల జయ కుమార్ మాట్లాడుతూ నవతరంలో ఓర్పు, సహనం తక్కువగా ఉంటున్నట్లు తెలిపారు. ఉద్రేకపూరిత నిర్ణయాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల హెచ్‌ఐవి లైంగిక వ్యాధులు విజంభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రిజ్వానా, టాటా ట్రస్ట్ విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి భాస్కరరావు, వికలాంగుల హక్కుల పోరాట సమితి శింగరాయకొండ మండల కన్వీనర్ సన్నిబోయిన నాగేశ్వరావు, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుడు అన్నం వీరప్రసాద్, సాంత్వనా సేవా సమితి సిబ్బంది మెత్తాళ్ల రాజారాం, ఆదిపోగు మోషే తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు : ఎయిడ్స్ దినోత్సం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపరాదని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాది. కాదని, లైంగిక చర్యల వల్ల, అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబంధాలు , కలుషిత రక్త మార్పిడి వల్ల వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కష్ణ చైతన్య, రవికిరణ్, శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపల్ జి రాజేంద్ర బాబు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

లేని భూమికి ఆన్‌లైన్‌లో నమోదు

రెవెన్యూ సిబ్బంది విచిత్ర లీలలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

కనిగిరి మండలం చిర్లదిన్నె పంచాయతీ పరిధిలోని బుడ్డాయపల్లికు చెందిన వీరపనేని చెన్నయ్య కుటుంబం రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. చెన్నయ్య, నీలవేణి దంపతులకు ఇద్దరు మగపిల్లలు. పెద్ద కుమారుడు చెన్నకేశవ 8వ తరగతి, చిన్నకుమారుడు ఆరో తరగతి చదువుతున్నారు. పిల్లలిద్దరికీ తల్లికివందనం పథకం నగదు జమ కాలేదు. ఇద్దరి పేర్లు అనర్హులుగా ప్రకటించారు. దీంతో వారు అధికారులను అశ్రయించారు. విద్యార్థుల తల్లి నీలవేణి పేరున ఏకంగా 12 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డులో ఉన్నట్లు చూపడంతో వారు విస్తుపోయారు. చీర్లదిన్నె గ్రామ సర్వే నంబర్ 438/1 లో 4.52 ఎకరాలు,446 లో 2.63 ఎకరాలు, 438 లో 3.52 ఎకరాలు, 347/10లో 0.57ఎకరాలు, 347/2 లో 0.15 సెంట్లు, 337/3లో 0.33 సెంట్ల భూమి ఉన్నట్లు రికార్డుల్లో నమోదు చేసి ఉంది. సెంటు కూడా లేని తనకు 12 ఎకరాలు భూమి ఉన్నట్లు రికార్డులో చూపడం వల్ల తమ పిల్లలకు తల్లికి వందనం మంజూరు కాలేదని తనకు న్యాయం చేయాలని కనిగిరి తహశీల్దారును నీలవేణి ఆశ్రయించారు. ఆన్‌లైన్‌లో పేరు తొలగిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో నీలవేణి దంపతులు తల్లికి వందనం కోసం గ్రామ సచివాలయంలో మరోసారి వాకబ్ చేశారు. నీలవేణి పేరుతో తొమ్మిది ఎకరాలు తొలిగించగా, ఇంకనూ 3.53 ఎకరాలు భూమి ఉన్నట్లు రికార్డుల్లో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. దీంతో ఆ అక్టోబర్ 14 న మరోసారి తహశీల్దారు కలిసి తమ పేరుతో ఉన్న భూమిని తొలగించి తమ పిల్లలకు తల్లికి వందనం అమౌంట్ మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ తన పేరుతో ఉన్న భూమిని ఆన్‌లైన్ తొలగించలేదని నీలవేణి దంపతులు వాపోయారు.

జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు....

జిల్లా కలెక్టర్ నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో గత సోమవారం వినతి పత్రం అందజేశారు. తన పేరున భూమి ఉన్నట్లు రికార్డుల్లో నమోదు కావడం వల్ల ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ ఫలాలు తాము పొందలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. లేని భూమి ఉన్నట్లుగా రికార్డుల నుంచి తొలగించాలని, లేకుంటే నమోదు చేసిన ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



సరిహద్దులను పరిశీలిస్తున్న డిఆర్‌ఒ

రాచవారిపాలెం దళిత కాలనీని సందర్శించిన డిఆర్‌ఒ

ప్రజాశక్తి మద్దిపాడు

మండల పరిధిలోని రాచవారిపాలెం మాదిగ పల్లెను డిఆర్‌ఒ బి. చిన్న ఓబులేసు సోమవారం సందర్శించారు. వరదలు వచ్చిన ప్రతిసారి మాదిగ పల్లె ముంపునకు గురవుతుందని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అందుకు సాక్ష్యం మొన్న వచ్చిన మొంథా తుఫాను నిదర్శనమని తమకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ ఇటీవల మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, పత్రా బంగారం, దుడ్డు వినోద్ ఆ కాలనీవాసులుతో కలిసి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు దష్టికి తీసుకెళ్లారు. ఎగు నుంచి గుండ్లకమ్మ వరద నీటితో మాదిగ పల్లె ముంపు గురవుతుందని ప్రత్యామ్నాయంగా మెరక ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి పునరావాసం కల్పించాలని కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లారు.కలెక్టర్ పి రాజబాబు ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన్న ఓబులేసు, ఆర్‌డిఒ లక్ష్మీ ప్రసన్న మాదిగ పల్లెను సందర్శించి కాలనీ వాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పత్రా బంగారం, దుడ్డు వినోద్ కుమార్ కాలనీ స్థితిగతులను వివరించారు. మాదిగ పల్లె గుండకమ్మకు దగ్గరగా ఉందన్నారు. గుండ్లకమ్మ గేట్లు ఎత్తిన ప్రతిసారి పూర్తిగా మాదిగ పల్లె ముంపుకు గురవుతూ ప్రజలుందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం గ్రామ సరిహద్దులతో కూడిన మ్యాప్ ను అధికారులు పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలు ఏమైనా ఉన్నాయా అని స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి క్లస్టర్ పరిధిలోని నెన్నూరుపాడు, మూగచింతల గ్రామానికి చెందిన రైతులు 1.538 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 1114 బేళ్లు బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 424 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ. 310, కనిష్ఠ ధర రూ. 50, సరాసరి ధర రూ. 125.80 పైసలు పలికింది. వేలంలో 15కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ పాఠశాలలకు 'నో బ్యాగ్ డే' నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉన్న 136 ఎయిడెడ్ పాఠశాలలకు ప్రభుత్వం ప్రకటించిన నో బ్యాగ్ డే నిధులను విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా నాయకులు కోరారు. ఈమేకు సోమవారం ఓ ప్రకటనలో టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షుడు కోడూరు వెంకటరావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలకు రూ 500, ఉన్నత పాఠశాలలకు రూ 1,000 చొప్పున ప్రభుత్వం కేటాయించిన నిధులు ఎయిడెడ్ పాఠశాలలకు ఇప్పటికీ విడుదల కాలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేస్తున్నట్లుగా ఎఫ్‌ఎల్‌ఎన్, తరల్ కిట్లు, క్రీడా సామగ్రి, పేరెంట్స్ కమిటీ మీటింగ్ నిధులు కూడా ఎయిడెడ్ పాఠశాలలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా రంగంలో అసమానతల్ని తొలగించాలంటే ఎయిడెడ్ పాఠశాలలను కూడా సమానంగా పరిగణించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు.

సిపిఎం నేత పెంచలయ్య హంతకులను శిక్షించాలి

పంగులూరులో ఆందోళన చేస్తున్న సిపిఎం కార్యకర్తలు

ప్రజాశక్తి - పంగులూరు

నెల్లూరులో సిపిఎం నాయకులు కామ్రేడ్ పెంచలయ్యను దారుణంగా హత్య చేసిన గంజాయి ముఠా హంతకులను కఠినంగా శిక్షించాలని సిపిఎం నాయకులు నాగబోయిన రంగారావు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరులో గంజాయి గుండాల ఆటలు అరికట్టేందుకు పెంచలయ్య విశేషమైన కృషి చేశాడని అన్నారు. ప్రజలందరిని చైతన్యపరిచి, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాడని తెలిపారు. పెంచలయ్య ఉంటే గంజాయి వ్యాపారానికి గండిపడు తుందని గ్రహించి హత్య చేశారని అన్నారు. ఈ హత్య ప్రజలందరికీ కనువిప్పు కలిగిస్తుందని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ గంజాయికి వ్యతిరేకంగా పెంచలయ్య విశేషమైన పోరాటం చేశాడని అన్నారు. పోరాటం ద్వారా ప్రజలందరినీ ఐక్యం చేశాడని అన్నారు. ఒక పథకం ప్రకారమే పెంచలయ్యను హత్య చేశారని అన్నారు. దీని వెనుక ఉన్న వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హత్యకు నిరసనగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుడిపాటి మల్లారెడ్డి, పి ఆదంసాహెబ్, తానికొండ సుధాకరరావు, పి ఏలియా, శ్రీనివాసరెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

రేపల్లె : నెల్లూరులో సిపిఎం నేత పెంచలయ్యను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. గంజాయి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరుస్తున్న యువ కళాకారుడు, సిపిఎం నేత పెంచలయ్యను కత్తులతో వెంటాడి హత్యచేయటాన్ని నిరసిస్తూ స్థానిక బస్ స్టాండ్ సెంటర్లో సిపిఎం నేతలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ గంజాయిని వ్యతిరేకిస్తూ పోరాటాలు నడిపిన సిపిఎం నేత పెంచలయ్య హత్య అత్యంత హేయమైన చర్యని అన్నారు. రాష్ట్రంలో గంజాయి ముఠా ఎంత విచ్చలవిడిగా విస్తరిస్తుందో ఈ ఘటన ఉదాహరణని అన్నారు. ఒక పథకం ప్రకారం గంజాయి ముఠా చేసిన దాడిలో పెంచలయ్య (37) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని అన్నారు. యువతను చైతన్య పర్చడానికి కళారూపాలు పోలీసుల సహకారంతో కూడా ప్రదర్శించారని తెలిపారు. గంజాయి మానండంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీంతో కామాక్షి అనే మహిళ కొంత కాలంగా ఆయన కదలికలపై నిఘా పెట్టిందని అన్నారు. చట్టాలు తననేమీ చేయలేవనే ధైర్యంతో హత్య మార్చారని ఆరోపించారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతిపక్ష, అధికార పార్టీలు ఇలాంటి వారికి మద్దతు ఇవ్వకుండా ముద్దాయిలకు కఠిన శిక్షలు పడేలాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు కె గోపి, వై కిషోర్, కె ఆశీర్వాదం, జె ధర్మరాజు, కె రమేష్, డివైఎఫ్ఐ అధ్యక్షులు సిహెచ్ ప్రకాష్, నాయకులు రత్నబాబు పాల్గొన్నారు.

అద్దంకి : నెల్లూరులో సిపిఎం నాయకులు పెంచలయ్యపై దాడి చేసి దారుణంగా హతమార్చిన గంజాయి మాఫియాను కఠినంగా శిక్షించాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మాఫియా టీంకు వెన్నులో వణుకు పుట్టేలా శిక్షలు అమలు చేయాలని డిమాండు చేశారు. పెంచలయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తంగరాల వెంకటేశ్వర్లు, ప్రజారోగ్య వేదిక జిల్లా అధ్యక్షులు కాపూరి రఘుచంద్, అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, జాగర్లమూడి శ్రీనివాసరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, రావులపల్లి కోటేశ్వరరావు, పి ఆదాం, సామేలు, గణేష్ పాల్గొన్నారు.

రేపల్లెలో సిపిఎం కార్యకర్తల నిరసన ర్యాలీ

అద్దంకిలో నిరసన ర్యాలీ చేస్తున్న సిఐటియు కార్యకర్తలు

మోడల్ టెస్ట్ పేపర్లు అందజేస్తున్న ఎంఈఓ దేవరాజ్

యుటిఎఫ్ మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే సంకలనం చేయబడిన మోడల్ టెస్ట్ పేపర్లు మండలంలోని వెల్లటూరు జెడ్పి ఉన్నత పాఠశాల్లో ఎఇఒ నీలం దేవరాజ్‌చే ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ మోడల్ టెస్ట్ పేపర్లు విద్యార్థులకు ఎంతో దోహద పడతాయని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అరుణకుమారి, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వి సురేష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న బివి సాగర్

హెల్ప్ డైరెక్టర్ సాగర్‌కు అవార్డు

ప్రజాశక్తి - అద్దంకి

హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ, నిర్మూలన, హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో హెల్ప్ సంస్థ చేస్తున్న సేవలకు గుర్తింపుగా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఆ సంస్థ డైరెక్టర్ బివి సాగర్‌కు అవార్డు అందజేశారు. ఆగస్టు 12 నుండి నవంబర్ 30 వరకు జరిగిన అవగాహన కార్యక్రమాలు క్షేత్రస్థాయి వరకు ప్రజలకు చేరువ చేశారని అభినందించారు. 25వేల మందికి కరపత్రాల ద్వారా 100 రోజుల్లో 150 కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. బాపట్లలో జరిగిన కార్యక్రమంలో హెల్ప్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్‌కు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె విజయమ్మ, లెప్రసీ, టిబి, ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డాక్టర్ వి సోమల నాయక్ ఉత్తమ స్వచ్ఛంద సంస్థ అవార్డు అందజేశారు. ఔట్‌రీచ్ వర్కర్ టి దుర్గ భవానికి ప్రశంసా పత్రం, మెమొంటోతో సత్కరించారు.

కాలువ నిర్మాణం చేయబడుతున్న హైవే అధికారులు

విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కాల్వ నిర్మాణం

ప్రజాశక్తి - పర్చూరు

పర్చూరు, చిలకలూరిపేట 167ఎ హైవే నిర్మాణం చేపడంతో తిమ్మరాజుపాలెం చుట్టుపక్కల రైతుల పొలాలు ముంపుకు గురై ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవ, ఆదేశాల మేరకు హైవే అధికారులు సిమెంట్ కాలువ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. నేషనల్ హైవే ఈ రోడ్డులోని 220కెవి సబ్‌స్టేషన్ ఆనుకొని వెళ్లటంతో వరద నీరు వెళ్లలేక ఈ ప్రాంతంలోని పొలాలు ముంపుకు గురై రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతులు సబ్‌స్టేషన్ వద్ద సిమెంట్ కాలువ నిర్మాణం చేపట్టాలని కోరారు. స్పందించిన హైవే అధికారులు 220 కెవి సబ్‌స్టేషన్ పక్కగా సిమెంట్ కాలువ నిర్మాణం చేపట్టారు. ఇదే రోడ్డులోని సగంలో నిలిచిపోయిన కల్వర్టు స్టోరేజి ప్రక్కన వరద నీరు వెళ్లేటట్లు కాలువ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కాలువ నిర్మాణం చేపట్టడం వల్ల రైతుల పొలాలు కొంత వరద ముంపుకు గురి కాకుండా ఉంటాయని రైతులు పేర్కొంటున్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని సూరవరపుపల్లి, యనమదల గ్రామాల్లో స్థానిక శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు సోమవారం పర్యటించారు. సూరవరపుపల్లిలో నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ కాలువలు పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పంపిణీ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అర్హులై ఉండి తమకు ఏ పథకమైన అమలు కాకపోతే సంబంధిత అధికారులను సంప్రదించి పొందాలని లబ్ధిపొందాలని కోరారు. యనమదల ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే టిడిపి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు.

పెన్షన్ అందజేస్తున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు రావిపాటి సీతయ్య, తహశీల్దారు రవి కుమార్, డిప్యూటీ ఎంపిడిఒ కృష్ణ, టిడిపి అధ్యక్షులు రంగయ్య చౌదరి, కోయ సతీష్, ఇంటూరి మురళి, సూరవరపుపల్లి యువకులు మల్లెల సాంబశివరావు, అశోక్, చేబ్రోలు సుబ్బారావు, ఇంటూరి శ్రీనివాసరావు, యనమదల నాయకులు దొడ్డా అప్పారావు, కార్యదర్శులు రాణి, శివ ప్రసాద్, సాల్మన్, నాభూషం పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్ల ఎత్తు తగ్గించాలి

ప్రజాశక్తి - పర్చూరు

జాతీయ రహదారిపై కనిపించకుండా ఉండేవి కేవలం స్పీడ్ బ్రేకర్లు. కొన్ని ప్రాంతాల్లో వేగం తగ్గించాలంటే బారికెట్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు తగ్గించేలా రవాణా, జాతీయ రహదారుల అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. వాడరేవు, పిడుగురాళ్ల 167ఎ రోడ్డులో ఇందుకు భిన్నంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు వాహన దారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. పర్చూరు, గుంటూరు, చిలకలూరిపేట నూతనంగా నిర్మాణం చేపడుతున్న పర్చూరు, గుంటూరు రోడ్డులోని వై జంక్షన్ వద్ద సంబంధిత అధికారులు ఎక్కువ ఎత్తున వేగ నిరోధకాలు నిర్మించారు. వీటివల్ల ద్విచక్ర వాహనదారులు అవి ఎక్కి దిగే క్రమంలో అదుపుతప్పి ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలవుతున్నారు. చిన్న కారులు అడుగు భాగంలో ధ్వంసం అవుతున్నాయని వాహన చోదకులు ఆరోపిస్తున్నారు. పిడుగురాళ్ళ, వాడరేవు 167ఎ నేషనల్ హైవే అధికారులు హైవే నిర్మాణంలో భాగంగా ఓవర్ బ్రిడ్జ్ సమీపం, అభయాంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఈ స్పీడ్ బ్రేకర్ల నిర్మాణాలు చేపట్టారు. ద్విచక్ర వాహనదారులు, కార్లకు స్పీడ్ బ్రేకర్లు ఇబ్బంది కలిగిస్తున్నాయి. కారు క్రింది భాగం, చక్రాల రేకులు స్పీడ్ బ్రేకర్లు రాసుకుంటూ ఉంటున్నాయని వాహనదారులు తెలిపారు. స్పీడ్ బ్రేకర్లు ఎత్తుగా వేయకుండా ఎత్తు తగ్గించి వాలుగా వేస్తే బాగుండేదని వాహనదారులు అంటున్నారు. సంబంధిత హైవే అధికారులు వేసిన స్పీడ్ బ్రేకర్లను ఎత్తు తగ్గించి వాలు ఎక్కువగా ఉండేటట్లు స్పీడ్ బ్రేకర్లు నిర్మాణాలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. తక్షణమే స్పందించి చర్యలు చేపట్టి ప్రమాదాలు నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.

ఎత్తుగా నిర్మించిన స్పీడ్ బ్రేకర్లు

బాధ్యతలు స్వీకరిస్తున్న మల్లికార్జునరావు

డిప్యూటీ ఎంపిడిఒ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జిఎస్‌డబ్ల్యుఎస్ శాఖకు నూతనంగా నియమించిన డిప్యూటీ ఎంపిడిఒ మల్లికార్జునరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎంపిడిఒ ఎస్ వెంకటరమణకు నియామక పత్రం అందజేశారు. అమృతలూరు డిప్యూటీ ఎంపిడిఒగా చదలవాడ ఉమాదేవి బాధ్యతలు చేపట్టారు.

బాధ్యతలు తీసుకుంటున్న కె శ్రీలత

కొల్లూరు : డిప్యూటీ ఎంపిడిఒగా గ్రామ వార్డు సచివాలయం శాఖకు కె శ్రీలత సోమవారం బాధితలు తీసుకున్నారు. ఆమె గతంలో చేబ్రోలు మండలం శలపాడు పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారు. పదోన్నతిపై కొల్లూరుకు బదిలీ అయ్యారు.

చెరుకుపల్లి : డిప్యూటీ ఎంపిడిఒగా ఎం అబ్దుల్ రహమాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా వేమూరు మండలం జంపనిలో విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై చెరుకుపల్లి డిప్యూటీ ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభానిని కలిసి బాధ్యతలు స్వీకరించారు. పదోన్నతిపై వచ్చిన ఆయనను అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అభినందించారు.

డిఎంపిడిఒ రహమాన్

అఖిల భారత మహాసభలను

విజయవంతం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి 2026 జనవరి 4 వరకు నిర్వహిస్తున్న సిఐటియు 18వ అఖిల భారతమహాసభలను జయప్రదం సిఐటియు జిల్లా నాయకులు కోరారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ ఆధ్వర్యంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ వారసత్వంలో పుట్టిన సిఐటియు, దేశవ్యాప్తంగా కార్మికవర్గ ఐక్యతకు కట్టుబడి నిరంకుశ, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాల్లో అగ్రభాగాన నిలుస్తున్నట్లు తెలిపారు. విశాఖలో మహాసభలు జరపడం ప్రత్యేకతను సంతరించుకున్నట్లు తెలిపారు. 1991 నుంచి సాగుతున్న నూతన ఆర్థిక విధానాలు కార్మిక వర్గాన్ని దెబ్బతీస్తున్నట్లు తెలిపారు. గత 11 సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాలకు కార్మికుల హక్కులను తాకట్టు పెట్టిందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను అమలు పరచడం ద్వారా కార్మికులను దుర్భర పరిస్థితులకు నెట్టివేసారని మండిపడ్డారు. సోషలిజమే ప్రస్తుత సంక్షోభాలకు పరిష్కారమని అభిప్రాయపడ్డారు. అఖిల భారత మహాసభల్లో విశాఖ ఉక్కు పరిరక్షణ తోపాటు భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు, సమస్యల పరిష్కార మార్గాలు చర్చించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో ఉద్యోగ, కార్మిక, కర్షక, సామాజిక, అభ్యుదయ సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జివి.కొండారెడ్డి, జి.శ్రీనివాసులు, పి.కల్పన, సిహెచ్. చిరంజీవి, పారా శ్రీనివాసరావు, కొర్నెపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పెంచలయ్య హత్యను ఖండిస్తూ నిరసన

ప్రజాశక్తి-కొండపి

నెల్లూరు పట్టణం వేదాయపాళెం సమీపంలోని ఆర్‌డిటి కాలనీలో సిపిఎం కార్యకర్త యువ నాయకుడు, కళాకారుడు కామ్రేడ్ కె పెంచలయ్య హత్య ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో కొండపిలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కేజీ.మస్తాన్ మాట్లాడుతూ అసాంఘిక, గంజాయి గూండాల దాడిలో హత్యకు గురైన పెంచలయ్య మతికి సంతాపం ప్రకటించారు. పెంచలయ్యను హత్య చేసిన గూండాలను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు గంజాయి బారిన పడకుండా యువతను చైతన్య పరుస్తున్నందున ఓర్చుకోలేని గంజాయి వ్యాపారం చేస్తున్న ముఠా ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిపారు. ఇలాంటి ముఠాలను కఠినంగా అణచి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకుడు వై.రూబెన్, కె. మల్లికార్జున్, బ్రహ్మయ్య, సుజాత, నిర్మల, కొండలరావు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు : పెంచలయ్యను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం మండల నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి, కనపర్తి సుబ్బారావు డిమాండ్ చేశారు. పెంచలయ్య హత్యను ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరుకు చెందిన సిపిఎం కార్యకర్త, ప్రజానాట్య మండలి కళాకారుడు పెంచలయ్యను దారుణంగా హత్య చేయడం బాధాకరమన్నారు. యాంటీ డ్రగ్స్ ఉద్యమాలలో చురుగ్గా పనిచేస్తుండటంతో గంజాయి ముఠా కక్షపూరితంగా దాడి చేసి హత్య చేశారన్నారు. నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాకుమాను సుబ్బారావు, ఉబ్బా వెంకటేశ్వర్లు, కాసిం, విక్రం, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కొండపిలో నిరసన తెలుపుతున్న నాయకులు

మద్దిపాడులో నిరసన తెలుపుతున్న నాయకులు


భవేష్‌ను అభినందిస్తున్న గీతారాణి

విద్యార్థికి అభినందనలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన స్మార్ట్ జన్ జూనియర్ కాలేజ్ విద్యార్థి డి.భవేష్‌ను ఆ కళాశాల కర్పండెంట్ డాక్టర్ గీతారాణి సోమవారం అభినందించారు. శింగరాయకొండ జూనియర్ కాలేజీలో ఇటీవల జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భవేష్ ప్రతి చూపి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల ఈనెల 5, 6, 7తేదీల్లో గుంటూరులో నిర్వహిస్తున్న అండర్-19 ఎస్‌జిఫ్ హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రకాశం జిల్లా తరఫున భవేష్ పాల్గొనున్నారు. అందులో భాగంగా భవేష్‌న అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గీతా రాణి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను కేవలం విద్యలోనే కాకుండా వివిధ రంగాలలో వారికున్న నైపుణ్యాలకు గుర్తించి ప్రోత్సహించాలన్నారు. తద్వారా వారిలో శారీరక, మానసిక వికాసం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాకేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

4న విద్యాసంస్థల బంద్ : ఎస్‌ఎఫ్ఐ

ప్రజాశక్తి-శింగరాయకొండ

విద్యా రంగంలోని సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 4న నిర్వహిస్తున్న బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు దేవా కోరారు. శింగరాయకొండలోని స్కూల్స్‌కు సోమవారం బంద్ నోటీసులు అందజేశారు.బంద్ సందర్భంగా ఈనెల 4న ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విద్యార్థి సంఘాలు గుర్తించిన ప్రధానమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. బంద్ ఆరంభం మాత్రమేనని, విద్యారంగ సమస్యలు పరిష్కారం కాని పక్షంలో భవిష్యత్తులో ఉద్యమాలను ఉధతం చేస్తామని ఆయన హెచ్చరించారు. బంద్‌కు విద్యాసంస్థల నిర్వాహకులు సహకరించాలని ఆయన కోరారు.

నోటీసు అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకుడు దేవా

పెండింగ్ కేసులపై దృష్టి సారించాలి : సిఐ

ప్రజాశక్తి-కొండపి

పెండింగ్ కేసులపై దష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కొండపి సిఐ సోమశేఖర్ తెలిపారు. సాధారణ తనిఖీలో భాగంగా కొండపి పోలీస్ స్టేషన్‌ను సోమవారం తనిఖీ చేశారు. తొలుత సీడీ ఫైళ్లను, రికార్డులను, కేసుల నమోదును పరిశీలించి సిబ్బందికి సలహాలను, సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు అందించే సేవలకు మరింత ప్రతిష్టను చేకూర్చే విధంగా బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు .ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా పోలీస్‌లపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా పనిచేయాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి.ప్రేమ్ కుమార్, ఎఎస్ఐ అంకారావు, కానిస్టేబుళ్లు సుధాకర్,అనిల్, బాషా తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న సిఐ సోమశేఖర్

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న మంత్రి స్వామి

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి-టంగుటూరు

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయస్వామి తెలిపారు. టంగుటూరు మండలం మల్లవరప్పాడు పంచాయతీ పరిధిలోని శివపురం గ్రామంలో లబ్ధిదారులకు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు మంత్రి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 2,83,200 మందికి ప్రతి నెలా రూ. 124.74 కోట్ల రూపాయలు పింఛనుగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎఎంసి చైర్మన్ రాచగల్లు వెంకటరావు, సాంఘిక సంక్షేమ శాఖడీడీ లక్ష్మీనాయక్, తహశీల్దారు ఆంజనేయులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు అందజేస్తున్న దామచర్ల సత్య

పింఛన్లు పంపిణీ చేసిన సత్య

ప్రజాశక్తి-జరుగుమల్లి

అర్హులకు పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. జరుగుమల్లి మండలం వావిలేటిపాడు గ్రామంలో లబ్ధిదారులకు ఎన్‌టిఆర్ భరోసా పింఛణ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజికవర్గ పరిశీలకులు అడక స్వాములు, ఎంపిడిఒ ఎంవి. రమణమూర్తి, తహశీల్దారు మురళీ, టిడిపి మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు,టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు నల్లమోతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే దామచర్ల

శ్రీవల్లూరమ్మ

ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణం

ప్రజాశక్తి-టంగుటూరు

శ్రీవల్లూరు దేవస్థానం ఆలయ ధర్మకర్తల మండలి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొన్నారు. శ్రీవల్లూరమ్మ దేవస్థానం చైర్మన్‌గా బొజ్జా శ్రీను, సభ్యులు పమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ భక్తుల కోర్కెలు తీర్చే మహిమ గల తల్లి వల్లూరమ్మ అని తెలిపారు. అనంతరం నూతన ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రమేష్, అర్చకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్ స్థలాలు స్థానికులకే కేటాయించాలి

తహశీల్దారు కార్యాలయం వద్ద ఆటోనగర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని ఈపూరుపాలెంలో ఆటోనగర్‌కు కేటాయించిన స్థలాలను పరిశ్రమల పేరిట హైదరాబాదు, గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు చెందిన వారికి కేటాయించడం తీవ్ర అన్యాయమని, ఈ చర్యలు రద్దు చేయాలని ఆటోనగర్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు పి కొండయ్య మాట్లాడారు. గత 40ఏళ్ళుగా ఈ ప్రాంతాన్ని ఆక్రమణ దారులు, ఇసుక మాఫియా బెదిరింపుల నుండి రక్షించుకునేందుకు ఆటోనగర్ సభ్యులు తీవ్రంగా పోరాడారని తెలిపారు. ఈ భూమిపై రెండు కేసులు హైకోర్టులో కొనసాగుతున్నప్పటికీ కోర్టు వ్యవహారాలు పట్టించుకోని బయట జిల్లాల వారికి స్థలాలు కేటాయించడం ఎలా సమంజసం అవుతుందని ప్రశ్నించారు. అప్పటి ప్రజాప్రతినిధుల సహకారంతో రోడ్లు, విద్యుత్ స్తంభాలు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయించామని అన్నారు. ఎపిఐఐసికి రూ.వేల్లలో చెల్లించామని, హైకోర్టు కేసులు రద్దు చేయించేందుకు పెద్దఎత్తున ఖర్చులు పెట్టామని అన్నారు. చెట్లు, తుప్పలు తొలగించి ఆటోనగర్‌ను శుభ్రం చేసామని తెలిపారు. ఈ స్థలం చీరాల ఆటోమొబైల్ వృత్తిదారులకే కేటాయించినట్లు తెలిపారు. కానీ కొంత మంది బ్రోకర్ల ప్రయోజనాల కోసం బయట వ్యక్తులకు ప్లాట్లు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సభ్యత్వం లేని వారికి ఇచ్చిన ప్లాట్లు వెంటనే రద్దు చేయాలని డిమాండు చేశారు. బయటి వారికి ఇచ్చిన అనుమతులు పూర్తిగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. హైకోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నందున ఈపూరుపాలెం పంచాయతీ విద్యుత్ మీటర్లకు అనుమతులు జారీ చేయరాదని కోరారు. ఆటోనగర్ స్థలాల కోసం డీడీలు, చలానాల రూపంలో భారీ మొత్తం చెల్లించి, కోర్టు కేసుల కోసం కూడా రూ.లక్షలు ఖర్చు చేసిన ఆటోనగర్ సభ్యులకు స్థలాలు కేటాయించాలని స్పష్టం చేశారు. అవసరమైతే భవిష్యత్తులో తీవ్ర ఆందోళనలు చేపట్టాలని హెచ్చరించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి శంకరరావు, ఉపాధ్యక్షులు దావూద్ భాష, పఠాన్ బుడే, రామిరెడ్డి, రామయ్య, బిట్రా పాండురంగారావు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

ఆరోగ్యంపై సూచనలు చేస్తున్న దిలీప్ కులకర్ణి

ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఆధునిక జీవన విధానంలో ఆరోగ్యంగా ఉండటమే మహాభాగ్యమని ఆర్‌సిఎం ప్రొడక్ట్స్ కంపెనీ ప్రతినిధి దిలీప్ కులకర్ణి అన్నారు. స్థానిక రోటరీ భవనంలో ఆరోగ్యంపై అవగాహన ఆర్‌సిఎం ఫుడ్ ప్రొడక్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యం నుంచి తీసిన నూనె ఉపయోగించటం ద్వారా మనం ఎంతో ఆరోగ్యవంతంగా ఉంటామని అన్నారు. ప్రస్తుతం వస్తున్న నూనె తోపాటు 10రకాల నిత్యవసర వస్తువుల్లో ఎంత కల్తీ ఉంటుందో, వాటి వల్ల ప్రమాదమేంటో వివరించారు. దీంతో చిన్నపిల్లల నుంచి యువకులు, మధ్యస్తులు, వృద్ధుల వరకు ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ఆరోగ్యం హార్దిక స్వలంబన లక్ష్యంగా కంపెనీ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రతినిధి సీతారాం, నాగలక్ష్మి మాట్లాడారు. పఠాన్ నానాబుడే, షేక్ కరీముల్లా, షేక్ షరీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

కౌలు రైతులకు పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి - బాపట్ల

అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు వర్తింపజేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి నాగరాజు అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన కౌలు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొంథా తుఫాను నష్టపరిహారం కౌలు రైతులకు ఇవ్వాలన్నారు. కౌలు కార్డులోని కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ క్రింద రుణాలు ఇవ్వాలని అన్నారు. ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు. కౌలు రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కారంచేడులో వరి పంట పూర్తిగా ధ్వంసమైందని అన్నారు. ఎకరాకు రూ.25వేలు ఖర్చు పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. భట్టిప్రోలు, కొల్లూరు ప్రాంతాల్లో రెండు సార్లు వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన ఏ ఒక్క రైతుకు నష్టపరిహారం అందలేదని తెలిపారు. పెట్టుబడి సాయం అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు ఇవ్వకుండా కౌలుకిచ్చిన భూమి యజమానికి ఇవ్వడం ఏ రకంగా సమర్ధనీయమని అన్నారు. వ్యవసాయం చేస్తున్న కౌలు రైతుకు ఇవ్వాలని కోరారు. కౌలు కార్డులో కౌలుదారులందరికీ బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించే విధంగా చేయాలని కోరారు. సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య, ఏడుకొండలు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జల్‌జీవన్ నిధులతో తాగునీటి సౌకర్యం

ప్రజాశక్తి - ఇంకొల్లు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల జీవన్ మిషన్ కింద దగ్గుబాడుకు పైపులైన్ నిర్మాణం, మంచినీటి సౌకర్యం కల్పించేందుకు రూ.1.25కోట్ల నిధులు మంజూరైనట్లు టిడిపి సీనియర్ నాయకులు షేక్ ఖాసిం సాహెబ్ తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ గతంలో వైసిపి హయాంలో ఈ నిధులు మంజూరైనప్పటికీ పనులు చేయక పోవడంతో వెనక్కి వెళ్ళిపోయాయని తెలిపారు. వాటిని మళ్లీ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు నాయుడు తిరిగి మంజూరు చేయించారని తెలిపారు. ఈ పథకంలో భాగంగా గ్రామానికి రూ.1.25కోట్లు మంజూరైనట్లు తెలిపారు. గ్రామంలో పైపులైన్ల నిర్మాణం, కొళాయి కనెక్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. 1981 – 82లో నిర్మించిన వాటర్ హెడ్ ట్యాంకు మరమ్మత్తులకు వచ్చినట్లు తెలిపారు. వాటర్ ట్యాంక్ మరమ్మతులు చేయటానికి మరో రూ.20 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. నిధులు మంజూరుకు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు కృషి చేశారని తెలిపారు. గ్రామంలో ఎన్‌ఆర్జిఎస్ నిధులతో రోడ్లు అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

తుపాను నష్ట నివారణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

దిత్వా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని సాగుభూములు నీట మునగ కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకం, నిల్వ, రవాణా ఏర్పాట్లను వివరంగా ఎఒ చుక్క విజయ రాజును అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఒడ్డు పట్టుకునే గోనె సంచులు అందించారు. రైతులు వడ్లు నిలువ చేసుకునేందుకు ఏర్పాటు చేసిన గోడౌన్ పరిశీలించారు. తుపాను షెల్టర్లు, సచివాలయాలు, పునరావాస కేంద్రాల నిర్వహణకు తగిన సౌకర్యాలు లేవని గుర్తించిన కలెక్టర్, ప్రభుత్వ పాఠశాలలను ప్రత్యామ్నాయ కేంద్రాలుగా ఎంపిక చేయాలని ఆదేశించారు. భారీ వర్షాలకు సంబంధించిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఎన్టీఆర్ భరోసా వృద్ధాప్య పెన్షన్ పంపిణీ చేశారు. సచివాలయం ప్రాంగణంలో మహిళల కుటీర పరిశ్రమ ఏర్పాటు చేసుకుని చేతి అల్లికలు నేర్చుకుంటున్న వాటిని పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏ విధంగా వీటిని తయారు చేస్తారు, మెటీరియల్ ఎక్కడి నుంచి తీసుకొస్తారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంట కాల్వలు, మురుగు కాల్వలు, పంట కాల్వల్లోని అవరోధాలు తొలగించి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిద్ధంగా ఉంచిన జెసిబి యంత్రాలు, గజ ఈతగాళ్లకు పంపిణీ చేసిన రక్షణ పరికరాలు, లైఫ్ జాకెట్లు, టార్చిలైట్లు, రోపుల సామగ్రిని, రేపల్లె ప్రధాన కాల్వ వద్ద చెడిపోయిన లాక్‌లను పరిశీలించారు. సముద్ర జలాలు కాల్వలోకి రాకుండా గేట్లు కీలకమని అధికారులు వివరించారు. గత తుపానులో లాక్‌లు పనిచేయక పోవడంతో వందల ఎకరాల పంట నీట మునిగిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కాల్వల్లో నీరు నిల్వ లేకుండా మార్గం సుగమం చేయాలని సూచించారు. తదుపరి భారతీయ తీర రక్షణ దళం కార్యాలయాన్ని సందర్శించారు. కమాండెంట్ రాజేంద్ర స్వరూప్‌తో తీర ప్రాంత సంరక్షణ, సాంకేతిక పరికరాలు, యంత్రాల వినియోగంపై సమీక్ష చేశారు. కొత్త లైట్ హౌస్ నిర్మాణానికి 1.5 ఎకరాల స్థలం కేటాయించినట్లు తెలిపారు. ఆయన వెంట అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, రేపల్లె ఆర్డీఒ రామలక్ష్మి, తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు, ఎంపిడిఒ ఎన్ నాగలక్ష్మి, ఎఒ చుక్కా విజయరాజు పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

వరుస దొంగతనాలతో జనం బెంబేలు

ప్రజాశక్తి - పంగులూరు

వరుస దొంగతనాలతో ప్రజలు వణికి పోతున్నారు. పది రోజులు, 15 రోజులు, వారానికి ఒక దొంగతనంతో ఆ గ్రామ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఎప్పుడు, ఎక్కడ, ఎవరి ఇంట్లో దొంగతనం జరుగుతుందో, దొంగలు ఏమి దోచుకుపోతారో అర్థం కాక సతమత మైపోతున్నారు. విషయాన్ని పోలీసులు దృష్టికి తీసుకెళ్ళిన, కేసులు పెట్టిన ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. మండలంలోని తూర్పు తక్కెలపాడులో పరిస్థితి ఇది. గ్రామంలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి. రూ.లక్షల విలువచేసే వస్తువులు పోతున్నా పట్టించుకునే నాధుడు లేడని అంటున్నారు. గ్రామానికి చెందిన ఏనికపాటి రఘునాయక స్వామి ఇంటిలో దొంగతనం జరిగింది. రఘునాయక స్వామి కుటుంబం హైదరాబాదులో ఉంటారు. ఈ వారంలో స్వగ్రామం వచ్చిన రఘునాయక స్వామి ఇంటి తలుపు తాళం పగలగొట్టి ఉండటం చూసి, తలుపు తెరిచి చూడగా, ఇంట్లో దొంగలు పడి వస్తువులు దోచుకుపోయినట్లు అర్థమైందని రఘునాయక స్వామి తెలిపారు. ఒక గోల్డ్ రింగ్, సిల్వర్ డాలర్లు, 40 కేజీల రాగి గంగాళం, దాని మూత, బిందె, బకెట్, బుంగ, రాగి కాగు, మిక్సీ, పిల్లలు డబ్బులు దాచుకునే హుండి, స్టీల్ స్టాండు, రాగి గ్లాసు, వెండి గ్లాసు, మొదలైన రూ.2లక్షల విలువ చేసే వస్తువులు పోయినట్లు ఆయన తెలిపారు. దొంగతనం జరిగిందని వెంటనే 100కి ఫోన్ చేశామని, రేణింగవరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పారు. అయినా ఇంతవరకు ఎలాంటి ఫలితం రాలేదని చెప్పారు. ఈ గ్రామంలో దొంగతనాలు ఎక్కువయ్యాయని, గతంలో గంటలు, బంగారు వస్తువులు, డబ్బులు దొంగలు దొంగిలించిన సంఘటనలో చాలా జరిగాయని తెలిపారు. పోలీసు స్టేషన్లో కేసులు పెట్టిన ఫలితం ఉండటం లేదని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబును వివరణ కోరగా తూర్పు తక్కెలపాడులో దొంగతనం జరిగిన విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. పాత సామాను దొంగిలించారని ఫిర్యాదు అనిదని, ఈ విషయమై పాత సామాన్లు కొనే వారిని విచారణ చేస్తున్నామని తెలిపారు. ఎవరు దొంగతనం చేసి ఉంటారనే విషయమై పరిశీలన చేస్తున్నామని తెలిపారు.

బాపట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన

ప్రజాశక్తి - బాపట్ల

ఎయిడ్స్ నియంత్రణకు ప్రజల్లో సామాజిక చైతన్యం పెంపొందించాలని డాక్టర్ ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసోసియేటెడ్ డీన్ ఎం సర్దార్ బేగ్ అన్నారు. ఎయిడ్స్ డే సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పట్టణంలో ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఎయిడ్స్ నిరోధం, జీవన రక్షణ వంటి నినాదాలతో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ వినోద, ప్రోగ్రాం ఆఫీసర్2 ఇ గౌతమి, ఎండి భావన, వై దిలీప్‌సేన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దంకి : ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల్లో 'ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం' సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్రతి ఏటా డిసెంబర్ 1న ఎయిడ్స్ అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలించవచ్చని అన్నారు. వైద్యశాల్లో రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల అధికారి డాక్టర్ వాహిలా చౌదరి, ఉచిత న్యాయ సహాయకులు టి మార్తశ్రీను, షేక్ మహమ్మద్ రఫీ, ఎం ప్రకాష్, పంతంగి ధనంజయరావు, కుమారి స్వప్న పాల్గొన్నారు.

నగరం : స్థానిక వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల్లో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ ఆర్ ప్రసన్న బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంవి శివయ్య, రెడ్ క్రాస్, రెడ్ రిబ్బన్ కో ఆర్డినేటర్ యు గోపికృష్ణ, ఎన్‌సిసి ఆఫీసర్ వి సాంబమూర్తి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, ఎన్‌సిసి క్యాడేట్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు సాగు చేయొద్దు

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో వివిఒ, విఆర్ఒ, విఆర్ఎలతో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు కె రవికుమార్ మాట్లాడారు. నల్లబర్లీ, తెల్లబర్లీ పొగాకు సాగు నిషేధిస్తు రాష్ట్ర ప్రభుత్వం 740జిఒ ఇచ్చినట్లు తెలిపారు. నల్ల, తెల్ల బర్లీ సాగు చేయవద్దని సూచించారు. ఉత్తర్వులకు విరుద్దంగా ఎవరైనా పొగాకు సాగు చేస్తే స్వయంగా తొలగిస్తామని అన్నారు. రైతులు పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ కన్వీనర్ ఎఒ కుమారి, ఆర్‌ఐ జ్యోతి, విఆర్ఒలు శేషుబాబు, రవి బాబు, సత్యం, పావని, కోటేష్, విఆర్ఎలు కరీముల్లా, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, నిజ్మా, ఝాన్సీ, మస్తాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
మంగళవారం 2 డిసెంబర్ 2025

పేదల జీవితాలకు ఆర్థిక భరోసా

పింఛన్లు పంపిణీ చేస్తున్న చీరాల ఎమ్మెల్యే కొండయ్య

అమృతలూరులో పెన్షన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ప్రజాశక్తి - చీరాల

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. పట్టణంలోని బెస్తపాలెం, సాయి కాలనీ, 5వ వార్డులో పెన్షన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం ప్రతి నెల 1న పెన్షన్లు పంపిణీ చేస్తూ దేశంలోనే అతి పెద్ద నగదు బదిలీని అమలు చేస్తోందని అన్నారు. గత 17 నెలల్లో రూ.50,763 కోట్లు పెన్షన్ల రూపంలో ప్రజల చేతుల్లోకి చేరాయని పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో పెన్షన్లు అమలు చేస్తోన్న ఘనత సిఎం చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ దేనని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్దన్, కమిషనర్ అబ్దుల్ రషీద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అమృతలూరు : మండలంలోని గోవాడలో శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వృద్ధులకు పెన్షన్లను అందజేశారు. గ్రామంలో పలు అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ప్రజల సమస్యలు తెలుసుకొని, తక్షణమే పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో నిర్మించిన మూడు సిసి రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, ఎంపిడిఒ మారుతి శేషమాంబ పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలో సామాజిక పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. మండలంలో 8,331 మంది పెన్షన్ దారులు ఉండగా రూ.3.49కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. 95 శాతానికిపైగా పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్థానిక నేతాజీ వృద్ధుల ఆశ్రమంలో పెన్షన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. పెన్షన్లను సక్రంగా పంపిణీ జరిగేటట్లు చూడడానికి పర్యవేక్షణాధికారులుగా నియమించినట్లు తెలిపారు. పెన్షన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. పెన్షన్ పంపిణీ రిపోర్టును ఎప్పటికప్పుడు అధికారులకు పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ శంషుద్దీన్, ఎఎంసి డైరెక్టర్ షేక్ బాబు, కార్యదర్శులు ఎ మస్తానరావు, ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపల్లె : వృద్ధులు తలెత్తుకొని తిరిగేలా ఆర్థిక భరోసా కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని టిడిపి నాయకులు శివప్రసాద్ అన్నారు. పట్టణంలోని 5, 6వ వార్డుల్లో పెన్షన్ల పంపిణీలో ఆయన మాట్లాడారు. పెన్షన్ పారదర్శకంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఇంటి వద్దే పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీఎ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో జివి నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు పాల్గొన్నారు.

పంగులూరు : ప్రభుత్వం అందించే నెలవారీ పెన్షన్ పేదల జీవితాలకు జీవనాధారంగా మారిందని టిడిపి నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు అన్నారు. ఎన్టీఆర్ పెన్షన్ మండలంలోని ముప్పవరంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అనేక మంది ఈ పెన్షన్ ఆధారంగానే జీవిస్తున్నారని తెలిపారు. పెన్షన్ జీవనాధారమని చెప్పారు. ముప్పవరంలో అమరనేని లక్ష్మీనారాయణ ఇటీవల మరణించగా ఆయన భార్య శోభారాణికి న్యూ ఫౌజ్ పెన్షన్ తెప్పించామని తెలిపారు. ఈ రోజు ఆమెకు పెన్షన్ అందజేశామని చెప్పారు. సిఎం చంద్రబాబు సహకారంతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో అర్హులైన పేదలందరికీ పెన్షన్లు అందజేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించడంలో ఎలాంటి పక్షపాతం లేకుండా చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విఆర్ఒ ఎం సుబ్బారావు, వెల్ఫేర్ అసిస్టెంట్ రమ్య, మహిళా కానిస్టేబుల్ అనంతలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ అంజలి, విఒఎ పద్మ, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు అద్దేపల్లి యోహాను, టిడిపి గ్రామ అధ్యక్షుడు వేల్పుల మరియదాసు, తిరుమలశెట్టి వీరాంజనేయులు, దాసరి రమేష్ పాల్గొన్నారు.

పెన్షన్ అందజేస్తున్న టిడిపి రేపల్లె నాయకులు శివప్రసాద్

పర్చూరులో పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎంపిడిఒ

పెన్షన్ అందజేస్తున్న పంగులూరు టిడిపి నాయకులు

పెన్షన్ అందజేస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో నిజాంపట్నంలోని మేకల శోభారాణి ఇంటికి వెళ్లి పింఛన్ నగదు అందజేశారు. సదరు లబ్ధిదారులైన శోభారాణితో ఆయన మాట్లాడారు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆమె కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. అరటి బోదెలతో గృహోప ఉపకరణాలు తయారు చేస్తున్న మహిళలతో ఆయన మాట్లాడారు. ఒక స్వచ్ఛంద సంస్థ సహకారంతో అనంతపురం నుంచి అరటి బోదెలు తెప్పించుకుని వివిధ రకాల వస్తువులు తయారు చేయడాన్ని పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా రూ.500లకు కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించారు. వరి రైతులకు గోనె సంచులు, టార్పాలిన్ పట్టలు ఉచితంగా పంపిణీ చేశారు. భారీ వర్షాల హెచ్చరికలతో అత్యవసరంగా గోదాములను గుర్తించామని తెలిపారు. గోదాములు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. నిజాంపట్నంలో 30 ట్రక్కర్లను రైస్ మిల్లులకు అనుసంధానించామని తెలిపారు. 17 శాతం తేమ ఉన్న ధాన్యం రైతు సేవా కేంద్రాల్లో అమ్ముకో వచ్చని అన్నారు. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి, తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు, ఎంపిడిఒ ఎన్ నాగలక్ష్మి, ఎఒ చుక్కా విజయరాజు ఉన్నారు.

డాక్టర్ మహేంద్రనాథ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - చీరాల

తెలుగుదేశం నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మద్దులూరి మహేంద్రనాథ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. కుటుంబ సభ్యులైన సినీ హీరో నిఖిల్ హాజరై సందడి చేశారు. శాసన సభ్యులు ఎంఎం కొండయ్య తనయుడైన మహేంద్రనాథ్‌కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయం నుండి భారీ ర్యాలీ డిమార్ట్, నల్లగాంధీ బొమ్మ సెంటర్, ముంతవారి సెంటర్, మున్సిపల్ ఆఫీస్, బస్టాండ్ వరకు సాగింది. ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల అర్పించి ఘన నివాళులు తెలిపారు. గడియార స్తంభం సెంటర్‌లో గజమాలతో మహేంద్రనాథ్‌ను అభిమానులు ఘనంగా సత్కరించారు. బాణసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. పట్టణంలోని పలు దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రార్థనలు చేశారు. సేవా కార్యక్రమాలు, అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్దన్, టిడిపి పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, తెలుగు యువత అధ్యక్షులు దోగుపర్తి బాల కృష్ణ పాల్గొన్నారు. తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన అభిమానులు, కూటమి నాయకులు, కార్యకర్తలకు డాక్టర్ మహేంద్రనాథ్ ధన్యవాదాలు తెలిపారు. చీరాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. రానున్న మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని టీడీపీ జెండా రెపరెపలాడేలా చేయాలని కోరారు.

కేక్ కటింగ్ చేస్తున్న డాక్టర్ మహేంద్రనాథ్

కోట ప్రసన్నకు స్వర్ణ పతకం

ప్రజాశక్తి - పర్చూరు

మైసూరు అవధూత దత్త పీఠం జాతీయస్థాయిలో నిర్వహించిన భగవత్ గీత కంఠస్థ పరీక్షల్లో ఉత్తమ శ్రేణిలో పర్చూరు మండల ఉపాధ్యక్షురాలు కోట ప్రసన్న ఉత్తీర్ణత సాధించారు. మైసూరు దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అవార్డు అందుకోవటం సంతృప్తి ఇచ్చిందని అన్నారు. తల్లిదండ్రులు సంస్కృత భాషను పిల్లలకు నేర్పించాలని సూచించారు. భారతీయ గ్రంథాలన్నీ సంస్కృతంలోనే ఉన్నాయని విదేశీయులు సైతం ఈ భాష పట్ల ఎక్కువ మక్కువ చూపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌జిఎస్ శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి సమేత అష్టలక్ష్మి దేవస్థాన ట్రస్టీ కోట శ్రీనివాసరావు కుమార్తె డాక్టర్ ఆశాలత ఉన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పి సత్యనారాయణ, లగడపాటి వెంకయ్య, కోట సత్యం అభినందించారు.

అవార్డు అందజేస్తున్న సచ్చిదానం స్వామి

మాట్లాడుతున్న సుధీర్ బాబు

పీఆర్సీపై ప్రభుత్వ ఊసే లేదు

ప్రజాశక్తి - బాపట్ల

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డిఎ, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆలిండియా సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఫెడరేషన్ ఆర్థిక కార్యదర్శి జోసెఫ్ సుధీర్ బాబు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌జిఒ హోంలో ఎస్‌టియు 79వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 జూలై నుండి 12వ పిఆర్‌సి అమలు కావాల్సి ఉందన్నారు. 29 నెలలు గడచినా ప్రభుత్వం పిఆర్సీ ఊసే ఎత్తడం లేదన్నారు. 12వ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలని కోరారు. అప్పటి వరకు 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు కేవలం ఒక్క డి ఎ ప్రకటించి చేతులు దులుపుకుందన్నారు. ఇంకా మూడు డిఏలు పెండింగులో ఉన్నాయని పేర్కొన్నారు.

ఎస్‌టియు జిల్లా నూతన కార్యవర్గం

ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ (బాపట్ల), ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు (కర్లపాలెం), ఆర్థిక కార్యదర్శి పివి నాగరాజు (బాపట్ల), గౌరవ అధ్యక్షులు చందా నరసింహారావు (నిజాంపట్నం), రాష్ట్ర కౌన్సిలర్లు వంకా ప్రభాకరరావు, గుడివాడ అమరనాథ్, గుగ్గిలం ఉదయ శంకర్, డివి సుబ్బారావు, మహిళా కన్వీనర్ షేక్ ఆదంబీ (కర్లపాలెం) ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రకాశం జిల్లా ఎస్టియు అధ్యక్షులు ఎర్రయ్య ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామచంద్రయ్య, గుంటూరు జిల్లా అధ్యక్షులు డి పెదబాబు, ప్రధాన కార్యదర్శి డికె సుబ్బారెడ్డి, వంకా ప్రభాకరరావు, కెఎస్ జిలానీ, నూరుబాషా సుభాని, డివి సుబ్బారావు పాల్గొన్నారు.

ఇంకొల్లులో ట్రాక్టర్లతో సెనగ పెడుతున్న చిత్రం

శనగ సాగుకు సిద్ధమైన రైతులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒంగోలు, అద్దంకితో పాటు గుంటూరు జిల్లాలోని పెదనందిపాడు, పత్తిపాడు, చిలకలూరిపేట నియోజకవర్గాల్లో రబి పంటగా శనగ సాగు రైతులు చేపట్టారు. మొంథా తుఫాను వర్షాలు పోయిన తరువాత రైతులు రబీ పంటలు సాగు చేసేందుకు తమ భూములు సిద్ధం చేసుకుంటున్నారు. గత వారం రోజులుగా మళ్లీ బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీంతో రైతులు విత్తనాలు వెదపెట్టిన తరువాత వాయుగుండం వర్షాలు పడితే మొలక దెబ్బతింటుందన్న ఆలోచనతో వేచి చూశారు. కొంత మంది రైతులు ధైర్యం చేసి సెనగ, మొక్కజొన్న విత్తనాలు ఈపాటికి పొలాల్లో ఎద పెట్టారు. అవి మొలకలు కూడా బయటకు వచ్చాయి. మిగిలిన రైతులు వర్షాలు పడతాయని వేచి చూస్తూ ఉండగా వాతావరణంలో మార్పు వచ్చిందే కానీ వర్షం పడలేదు. దీంతో నవంబర్ నెల కూడా ఆఖరికి వచ్చిందని, అదును దాటి పోతుందని, ధైర్యం చేసి రైతాంగం అంతా తమ పొలాలకు ఎరువులు పెట్టటంతో పాటు విత్తనాలు కూడా ఉధృతంగా ట్రాక్టర్లతో పెడుతున్నారు. బుధ, గురువారాలతో దాదాపు రబీ పంటలుగా సాగు చేసే శనగ, మొక్కజొన్న విత్తనాలు వేయటం 80శాతంపైనే పూర్తవుతుంది. పల్లపు ప్రాంతాల పొలాల రైతులు మారిన వాతావరణం తో పాటు 30న వర్షాలు పడతాయనే హెచ్చరికలతో అప్పటి వరకు వేచి చూచే ధోరణిలో ఉన్నారు.

పెన్షన్..అటెన్షన్

- నేతలందరూ లబ్ధిదారుల వద్దకు..
- మంత్రులు, ఎమ్మెల్యేలందరూ ఇదే కార్యక్రమంలో..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఏ చిన్న లబ్ధి కలిగించినా ప్రజల్లో పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటేనే భవిష్యత్ అన్న భావనలో పాలక పార్టీలు కనిపిస్తున్నాయి. చేసింది చెప్పుకోలేకనే ఓడిపోతున్నామనే ఆందోళన కూడా ఎన్నికల ఫలితాల సమయాల్లో వింటుంటాం. ఇప్పుడు ఏం చేసినా ఫలితం పొందే వారికి తెలుస్తుందే తప్ప జనానికి మరింతగా తెలియజేయడానికి దాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవడం కూడా వ్యూహం గానే మారింది. ఇప్పుడు పెన్షన్ పంపిణీ కార్యక్రమం కూడా ఇదే కోవకు చేరింది. ప్రతి నెలా ఒకటో తేదీ వచ్చిందంటే మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడున్నా నియోజకవర్గానికి చేరుకోవాల్సిందే.. పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు వస్తున్నారంటే అధికారులు కూడా వాలిపోతారు. ఇప్పుడూ అదే జరుగుతోంది. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పెద్ద కార్యక్రమంగా మారిపోయింది. సోమవారం నాడు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామితో పాటు శాసనసభ్యులు, ఇన్‌ఛార్జిలు అందరూ క్రమం తప్పకుండా నియోజకవర్గాల్లో ఏదో ఒక గ్రామం ఎంచుకొని పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్రస్థాయి హోదాల్లో ఉన్న ఛైర్మన్లు, నామినేటెడ్ ఛైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొంటున్నారు. ఏదేమైనా తెల్లారేసరికి వృద్ధుల వద్దకు వెళ్లి పెన్షన్ డబ్బులు ఇచ్చారు. వారితో మాటామంతీ చేశారు. బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చాక మొదటిసారిగా పెన్షన్ నాలుగు వేలకు చేసినప్పటి నుంచీ ఈ కార్యక్రమానికి నేతలు తప్పకుండా హాజరుకావాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. దీంతో అందరూ అదే పనిలో ఉన్నారు. పెన్షన్ పంపిణీ చేశాకే మిగతా పనుల్లో ఉంటున్నారు.

పింఛన్ అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

త్రిపుల్ ఐటీ సాధన కోసం..

సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-పామూరు

మండలంలోని దూబగుంట వద్దనే త్రిపుల్ ఐటీ కళాశాలను నిర్మించాలని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని కోరుతూ సోమవారం సిపిఎం చేపట్టిన పాదయాత్రను పామూరులోని సుందరయ్య భవన్ సెంటర్లో పార్టీ జిల్లా కార్యదర్శి మాబు జెండా ఊపి.. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఐక్యంగా పోరాటాలు సాగించడం ద్వారా త్రిబుల్ ఐటీ కళాశాలను సాధించుకోగలమని చెప్పారు. వెనుకబడి ఉన్న పామూరు, సిఎస్‌పురం మండలాలు అభివద్ధి చెందాలంటే దూబగుంట వద్దనే త్రిబుల్ ఐటీ కళాశాలను నిర్మించాలని కోరారు. రాజకీయ నాయకులు ఓట్ల కోసం వెలుగొండ ప్రాజెక్టును ఆయుధంగా మార్చుకున్నారన్నారు. నాలుగు సంవత్సరాల లోనే పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును పాలకులు స్వార్థంతో పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హనీఫ్, జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు, కె.మాల్యాద్రి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రస్తుత కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సెల్ఫీ ఛాలెంజ్ పేరుతో కూటమి నాయకులు అందరితో కలిసి దూబగుంట వద్దనే త్రిబుల్ ఐటీ నిర్మించాలని కోరుతూ సెల్ఫీ ఫోటో దిగారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ డిమాండ్‌ను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు అందుబాటులో లేక వలసపోతున్నారని, ప్రైవేటు చదువు చదివించలేక విద్యార్థులు తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని త్రిబుల్ ఐటీ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం వల్ల ఉన్నత విద్య ప్రతి కుటుంబానికీ అందుతుందన్నారు. దూబగుంటలో త్రిబుల్ ఐటీ కాలేజీని నిర్మించి, బల్లి పల్లెలో మరో అగ్రికల్చర్ కాలేజీని సాధిస్తే నియోజకవర్గంలో అభివద్ధికి బాటలు వేసినట్లేనని చెప్పారు. కనిగిరి నియోజకవర్గానికి వెలిగొండ ప్రాజెక్టు, త్రిబుల్ ఐటీ కళాశాల, నిమ్జ్, పీసీ పల్లిలో బయోగ్యాస్.. పనులను సాధించగలిగితే నియోజకవర్గంలోని నిరుద్యోగులకు, ప్రజలకు ఉపాధి దొరుకుతుందన్నారు. కార్యక్రమానికి ముందుగా పాదయాత్రలో పాల్గొన్న వారికి పార్టీ కండువాలు వేసి.. పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్ర చేస్తున్న వారికి పామూరులోని పూల మార్కెట్ సెంటర్‌లో ముఠా కూలీలు పూలతో స్వాగతం పలికారు. ఈ పాదయాత్ర కార్యక్రమం పామూరులోని సుందరయ్య భవన్ సెంటర్ నుంచి ప్రారంభమై, సిఎస్పురం రోడ్డు, డివి పాలెం, కొత్తపల్లి, కాటంవారిపల్లి, గ్రామాల మీదుగా త్రిబుల్ ఐటీ కళాశాల భూమి పూజ చేసిన ప్రాంతం వరకు సాగింది. అక్కడ వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా, ఊసా రాజ్యలక్ష్మి, సయ్యద్ షమీ, వైవి.నారాయణ, సిహెచ్.వెంకటేశ్వర్లు, కె.శంకర్, షేక్ అల్లాబక్ష్, షేక్ ఖాసిం సాహెబ్, ఎం.ప్రసాద్, వై.జయరావు, వై.సామేల్, సిహెచ్ కొండయ్య, బత్తుల నాగేశ్వరరావు, రమీజ, కె ధనలక్ష్మి, షేక్ మస్తానమ్మ, నారాయణమ్మ, పి.శ్రీనివాసులు, ఎం.శ్రీనివాసులు, ఎం.రత్నారెడ్డి, ప్రజానాట్యమండలి నాయకులు పేతురు, మహపీరా, రబ్బాని పాల్గొన్నారు.

ఉపకార వేతనాల పరీక్షలు

పకడ్బందీగా నిర్వహించాలి..: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జాతీయ ప్రతిభ ఉపకార వేతనాల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీక్షణ సమావేశ మందిరంలో ఆయన సమావేశం నిర్వహించారు. జాతీయ ప్రతిభ ఉపకార వేతనాల పరీక్షలు ఈనెల 7వ తేదీన ఆదివారం జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరగనున్నాయని తెలిపారు. ఈ పరీక్షలకు ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారికి సంవత్సరానికి రూ.12 వేల చొప్పున నాలుగు సంవత్సరాలు అందజేస్తారని పేర్కొన్నారు. జిల్లాలో బాపట్ల, చీరాల, రేపల్లె రెవెన్యూ డివిజన్ల పరిధిలో 11 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు జరుగుతాయన్నారు. 2,412 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలను, చీఫ్ సూపరింటెండెంట్లను, రూట్ అధికారులను, కస్టోడియళ్లను నియమించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రాథమిక వైద్యం అందించడానికి ప్రతి పరీక్షా కేంద్రంలో ఏఎన్ఎంలను నియమించామన్నారు. పరీక్షలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ బస్సులు నడపాలని, విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు. పోలీసుల బందోబస్తు నిర్వహించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి శానిటేషన్ చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు సమర్థంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, అధికారులు పాల్గొన్నారు.

పంట నష్టం జరగకుండా చర్యలు

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దిత్వా తుపాను కారణంగా జిల్లాలో అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని, పంట నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ దిత్వా తుఫాను కారణంగా ఎక్కడ కూడా పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇటీవల కురిసిన మొంథా తుఫాను కారణంగా తీసుకున్న జాగ్రత్తలను దష్టిలో పెట్టుకుని అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామ సచివాలయం ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసుకొని మండల స్థాయి అధికారిని సూపర్వైజర్‌గా ఏర్పాటు చేసి ఒక ప్రణాళిక ప్రకారం పనిచేయాలని చెప్పారు. అధికారులు నిరంతరం జూమ్ సమావేశాలను ఏర్పాటు చేస్తూ వారి పరిధిలోని మండల, గ్రామస్థాయి అధికారులకు సూచనలు సలహాలు అందజేస్తూ, వారి పనితనాన్ని మెరుగుపరిచే దిశగా పనిచేయాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

జిల్లాలో 10 శాతం కూడా వరి కోత అవలేదని, వరి దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మండలంలో వాగులు, కాలువలకు సంబంధించి మ్యాప్ తయారు చేయాలన్నారు. అధికారులు వారి పనులను సూక్ష్మ పరిశీలనలో చేయాలన్నారు. అధికారులు వారి శాఖకు సంబంధించి పనులను ఎప్పటికప్పుడు కలెక్టర్ దష్టికి తీసుకువచ్చి వాటికి పరిష్కార మార్గాలు చూడాలని చెప్పారు. జిల్లా అభివద్ధికి కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు కషి చేస్తానన్నారు. ప్రభుత్వం డిప్యూటీ ఎంపీడీవో స్థాయి అధికారులను మండల జిఎస్డబ్ల్యూఎస్ అధికారులుగా 26 జిల్లాలకు 686 మందిని నియమించినట్లు తెలిపారు. మండల జీఎస్టీపీఎస్ అధికారులకు ఉత్తర్వులు ఇచ్చిన వాటిలో బాపట్ల జిల్లా మొదటి జిల్లా అని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చినప్పుడు అధికారులకు ఇచ్చిన సూచన మేరకు పనులు పూర్తి చేసి ఉండాలని, సమస్యలను అధిగమించి ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, అన్ని శాఖల జిల్లా అధికారులు, వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మాగుంట సుబ్బరామరెడ్డి సేవలు నిరుపమానం

మంత్రులు గొట్టిపాటి, డివిబి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు మాజీ ఎంపీ, కీర్తిశేషులు మాగుంట సుబ్బరామరెడ్డి చేసిన సేవా కార్యక్రమాలు నిరుపమానమని, ప్రకాశం అభివృద్ధిలో మాగుంట కుటుంబం చెరగని ముద్ర వేసిందని రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఒంగోలు మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామరెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా ఒంగోలు రాంనగర్ 2వ లైన్‌లోని ఎంపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఒంగోలు నగరంలోని హోటల్ అభిలాష్ సెంటర్ వద్ద ఉన్న మాగుంట సుబ్బరామరెడ్డి విగ్రహానికి, రైల్వే స్టేషన్‌లో రోడ్డులోని విగ్రహానికి, అద్దంకి బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నతపాఠశాల మైదానంలో జరిగిన సంస్మరణ కార్యక్రమంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. తరువాత జరిగిన సభకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ మాగుంట సుబ్బరామరెడ్డి గొట్టిపాటి, దామచర్ల కుటుంబాలతో ఆత్మీయ అనుబంధాన్ని కొనసాగించారన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారన్నారు. జిల్లాలో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేశారని, జూనియర్ కళాశాలలను స్థాపించి పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. ఆయన ఆశయాల సాధనకు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ మాగుంట సుబ్బరామిరెడ్డి చివరి శ్వాస వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజహితం కోసం పాటుపడ్డారని కొనియాడారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ మాగుంట సుబ్బరామరెడ్డి సేవలు అజరామరమని, నీటి దాతగా, విద్యా దాతగా ఎనలేని సేవలు చేశారన్నారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెలలో చిర స్థాయిగా నిలిచిన తన అన్న మాగుంట సుబ్బరామరెడ్డి 30వ వర్ధంతిలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. వచ్చే ఎన్నికలలో తాను పోటీ చేయనని, తమ వారసుడు మాగుంట రాఘవ రెడ్డిని ప్రజలు ఆదరించాలని కోరారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, దర్శి, గిద్దలూరు టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గూడూరి ఎరిక్షన్ బాబు, మార్కాపురం ఎమ్మెల్యే తమ్ముడు రామిరెడ్డి ప్రసంగించారు. ఎంఎస్ఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బంగారు పతకాలు, సర్టిఫికెట్లను అతిథులు అందజేశారు. అనంతరం ప్రకాశం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం ఆకట్టుకుంది. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, మాల కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ పి.విజయ్‌కుమార్, మంత్రి శ్రీనివాసరావు, శింగరాజు రాంబాబు, టివి శ్రీరామ్మూర్తి, ఒంగోలు నగర అధ్యక్షులు బండారు మదన్, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, ఒంగోలు ఏఎంసి ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు తనయులు, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, మాగుంట నిఖిల్ రెడ్డి, పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ కండే శ్రీనివాసులు, అయినాబత్తిని ఘనశ్యామ్, బెల్లం సత్యనారాయణ, ఆత్మకూరి బ్రహ్మయ్య, ప్రసాద్, పమ్మి భద్రిరెడ్డి, మాగుంట అభిమానులు, నగరంలో ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు